ప్రజాజ్యోతి
సోమవారం । 6 । మే । 2024
ఖమ్మం

### ఈవీఎంల కమీషనింగ్ ప్రక్రియలో

# ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలి

### – జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి, మే 5, ప్రజాజ్యోతి:
ఇవిఎం ల కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. ఆదివారం రిటర్నింగ్ అధికారి, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్న ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ల ఇవిఎం, వివిప్యాట్ల కమీషనింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ల కనెక్షన్లపై, కమీషనింగ్ ప్రక్రియలో చేయాల్సిన, చేయకూడని పనుల విషయమై పూర్తి అవగాహన కల్గివుండాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లోని బ్యాలెట్ స్క్రీన్ తెరచి, బ్యాలెట్ పత్రాల కూర్పు సక్రమంగా చేపట్టి, బ్యాలెట్ స్క్రీన్ ని అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లో అవసరమగు సంఖ్య వరకు అభ్యర్థుల, నోటా తో సహా అన్ మాస్క్ చేయాలన్నారు. వీల్ సు మొదటి బ్యాలెట్ యూనిట్ కి బీయు-1 గా, రెండో దానికి బీయు-2గా,

మిగతా 2లో

# నా జీవితం తెరిచిన పుస్తకం

### మీ ఊరి రైతు బిడ్డను ఆశీర్వదించండి

### మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి

### బలపాల గ్రామస్తుల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి మే 5,ప్రజా జ్యోతి:
నా జీవితం తెరచిన పుస్తకం, మీ మధ్య పుట్టి పెరిగాను, నేనేంటో మీకు తెలుసు..మీ ఆత్మీయతను మర్చిపోలేను.. మీ రుణం సేవ ద్వారా తీర్చుకుంటున్నాను. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు సహకరించి మీ రైతు బిడ్డను మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మంలోని సప్తపది ఫంక్షన్ హాలులో బలపాల గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం జరిగింది. నామ గారు పాల్గొని, వారితో మమేకమై ఆత్మీయతను, తీపి గుర్తులను, గత స్మృతులను వారితో

మిగతా 2లో

# మనదే విజయం ... ఖమ్మం ఖిల్లాపై బిజెపి జండా ఎగురుతుంది..

### -బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు -బీజేపీ లోకి భారీగా చేరికలు

### - సింగరేణి ప్రజాప్రతినిధులు కమలం బాట

ఖమ్మం ప్రతినిధి, మే 5, ప్రజాజ్యోతి:
పార్లమెంటు ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ భారతీయ జనతా పార్టీలో చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఆదివారం ఒక్కరోజే ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలోని ఐదు మంది ఎంపీటీసీలు, 20 మంది తాజా మాజీ సర్పంచులు, 50 మంది వార్డ్ మెంబర్స్, రఘునాథపాలెం మండలంలోని పలువురు గిరిజన ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీ ల నుంచి బీజేపీ లో చేరారు. ప్రధాన మంత్రి మోడీ చరిష్మా, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా జయకేతనం ఎగరవేస్తున్న తాండ్ర వినోద్ రావుల విజన్ లకు ఆకర్షితులై వారంతా పార్టీలో చేరారు. ఖమ్మంలో జరగబోతున్న పెను మార్పులో తామంతా భాగస్వాములం కావాలని బీజేపీలో చేరినట్లు వారు చెప్పారు.

మిగతా 3 లో

# దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం నడుస్తోంది

### - 3వ సారీ కూడా ప్రధాని నరేంద్ర మోడీ

### - ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్

ఖమ్మం, మే 5 ప్రజా జ్యోతి:
దేశంలో నరేంద్ర మోడీ ప్రభంజనం కొనసాగుతుం దని , 3వ సారీ కూడా నరేంద్రమోడీ ప్రధాని అవుతారని ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుదర్శన్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే దళితులకు గిరిజనులకు ఫలాలు పదవులు దక్కుతున్నాయని అన్నారు.




కేంద్రంలో దళిత, గిరిజనులు 18 మంది మంత్రులుగా ఉన్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ దళిత, గిరిజనులకు ఎంతమందికి మంత్రి పదవులు ఇచ్చారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి దళిత, గిరిజనులకు రాష్ట్రపతి పదవులు ఇచ్చి గౌరవించిందని గుర్తుచేశారు.

30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాదిగలకు మొండి చేయి చూపిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలిపిన బిజెపికి మందకృష్ణ మాదిగ మద్దతు ఇచ్చారని అన్నారు. దేశ రక్షణతో పాటు దళిత, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి కృషిచేస్తున్న మోడీ ప్రధాని కావాలంటే ఆయన ప్రతినిధి తాండ్ర వినోద్ రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్, కొత్తపల్లి వృధ్వి, తగరం శ్రీనివాస్, దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్డియాక్ అరెస్టుతో మౌనిక మృతి

### గుండెలవిసేలా రోదిస్తున్న తల్లిదండ్రులు



బోనకల్, మే5, ప్రజాజ్యోతి:
చేతికొచ్చిన కూతురు అకాల మరణాన్ని జీర్ణించుకోలేని తల్లి దండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్న హృదయ విధారక సంఘటన మండలంలోని కలకోట గ్రామంలో ఆదివారం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి,కొత్తగుండ్ల పురుషోత్తం, సుశీలమ్మకు ఏకైక కూతురు మౌనిక (27) ఎమ్మెస్సీ జువాలజీ, బీఈడీ పూర్తి చేసి ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలో ఉద్యోగం కోసం అవనిగడ్డలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని సమాయత్తమవుతుంది కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఖమ్మంలోని ప్రముఖ హాస్పిటల్ లోనే సర్జరీచేశారు, హాస్పటల్ సిబ్బంది సూచన మేరకు హైదరాబాదులోని యశోద హాస్పిటల్‌కి ట్రాన్స్ఫర్ చేశారు అక్కడ నుంచి నిమ్స్ హాస్పట ల్‌కి షిఫ్ట్ చేశారు డాక్టర్లు వైద్యం చేస్తున్న సమయంలో కార్డియాక్ అరెస్టుతో శనివారం అర్ధరాత్రి 12 గంటలకు నిమ్స్ హాస్పటల్, హైదరాబాదులో మరణించారు,ఏకైక కూతురు

మిగతా 2 లో

### టెట్‌పై నిర్లక్ష్యం వ్యవహరించిన

# విద్యాశాఖ కమీషనర్‌పై చర్య తీసుకోవాలి

### టిఎస్ యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్

ఖమ్మం టౌన్ మే 5, ప్రజాజ్యోతి :




తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్ ను ఆ బాధ్యతలనుండి తొలగించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు.

టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సెప్టెంబర్లో అర్ధాంతరంగా నిలిచిపోయిన పదోన్నతులు కొనసాగింపుకు ఆటంకంగా ఉన్న టెట్ పై ఎన్సీటిఈ వివరణ తీసుకోవాలని పదేపదే ప్రాతినిధ్యాలు చేసిన దరిమిలా ఫిబ్రవరిలో క్లారిఫికేషన్ కోసం లేఖ వ్రాసి రహస్యంగా ఉంచారు. ప్రధానోపాధ్యాయులకు, పనిచేస్తున్న పాఠశాలల స్థాయిలో మార్పు లేనప్పుడు పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8 న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా ఉపాధ్యాయులందరినీ మానసికాందోళనకు గురిచేయటంతో పాటు అందరినీ టెట్ కు దరఖాస్తు చేయించటం ద్వారా లక్షల రూపాయులు వృధా చేయించారని పాఠశాల విద్యా కమీషనర్ వైఖరి పై చావ రవి మండిపడ్డారు.

గత మూడు సంవత్సరాలుగా కమీషనర్ పనితీరు బాగా లేదని, ఉపాధ్యాయులు, సంఘాలు చివరికి ప్రజా ప్రతినిధులతో సైతం సరిగా వ్యవహరించటం లేదని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని రవి డిమాండ్ చేశారు. సెప్టెంబర్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించి కొరత లేకుండా చూడాలని, సర్వీసు పర్సన్స్ ను నియమించాలని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయాలని, గురుకులాల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న నాలుగు వాయిదాల డిఎ ను విడుదల చేయాలని, గత పిఆర్సీ బకాయిలతో సహా ట్రెజరీ ఆమోదం పొంది ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గాభవాని, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వి. నాగమల్లేశ్వరరావు, పారుపల్లి.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు బుర్రి. వెంకన్న, కోశాధికారి వల్లంకొండ.రాంబాబు, కార్యదర్శులు పి.సురేష్, ఉద్దండు షరీఫ్, డి. నాగేశ్వరరావు, యస్.సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలి

(మొదటి పేజి తరువాయి)



మూడో బ్యాలెట్ యూనిట్ కి బీయు-3గా సెట్ చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ ఔటర్ కవర్ ని పింక్ పేపర్ సీల్, అడ్రస్ ట్యాగ్ లతో సీల్ చేయాలన్నారు. కంట్రోల్ యూనిట్ లో కొత్త పవర్ ప్యాక్ ని పవర్ ప్యాక్ కాంపార్టుమెంట్ లో పెట్టి, అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. వివిప్యాట్ లో కొత్త పేపర్ రోల్ ని పేపర్ రోల్ కాంపార్టుమెంట్ లో, కొత్త పవర్ ప్యాక్ ని పవర్ ప్యాక్ కాంపార్టుమెంట్ లో అమర్చాలన్నారు. వివిప్యాట్ లో సీరియల్ నెంబర్, అభ్యర్థి పేరు, సింబల్ ని సింబల్ లోడింగ్ యూనిట్ తో లోడ్ చేయాలన్నారు. వివిప్యాట్ పేపర్ రోల్ కాంపార్టుమెంట్ ను అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి, రాజకీయ పార్టీల ప్రతినిధుల సంతకాల పింక్ పేపర్ సీల్ లను వాడాలన్నారు. అడ్రస్ ట్యాగ్ నెంబరింగ్ చెక్ చేసుకోవాలన్నారు. పేపర్ సీల్లు సరిచూసుకోవాలన్నారు. కమీషనింగ్ కి హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులను కమీషనింగ్ ప్రక్రియను గమనించాలన్నారు. ఇవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి, కమీషనింగ్ హాల్ వరకు సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. రిజర్వ్ పోలింగ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ లో 36 టేబుళ్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ లో 29 టేబుళ్లు ఏర్పాటుచేసి, కమీషనింగ్ ప్రక్రియ చేపట్టినట్లు, సోమవారం లోగా ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ సురభి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, తహశీల్దార్లు, అధికారులు ఉన్నారు.

---

# కార్డియాక్ అరెస్టుతో కొత్తగుండ్ల మౌనిక మృతి

(మొదటి పేజి తరువాయి)

కావడం వల్ల అపురూపకంగా పెంచుకొన్నారు,మౌనిక మరణంతొ తల్లి దండ్రులు రోధిస్తున్న తీరు పలువురును కంటతడి పెట్టించింది,తండ్రి పురుషోత్తం గ్రామంలోని సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా ఉంటూ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు, మౌనిక మరణ వార్త తెలిసిన వెంటనే నియోజకవర్గ టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మాజీ సర్పంచ్ దంపతులు అమరయ్య దయామణి, మాజీ వార్డు సభ్యులు కొత్తగుండ్ల పురుషోత్తం,యంగల వెంకటేశ్వర్లు,మాతంగి శ్రీనివాసరావు,షేక్ మస్తాన్,రిపోర్టర్ మదార్ సాహెబ్, పాస్టర్ సుంకర రామారావు,పలుపార్టీ ల నాయకులు, ప్రముఖులు ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# నా జీవితం తెరిచిన పుస్తకం

(మొదటి పేజి తరువాయి)

.

పెనవేసుకున్న అనుభూతులను పంచుకున్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి, తన విజయానికి కృషి చేయాలని పేర్కొన్నారు. బలపాల రైతు బిడ్డగా 25 ఏళ్ల తన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. దేశంలో ఏ ఎంపీ కి దక్కని గౌరవం తనకు దక్కిందని చెప్పారు. పార్లమెంట్ కు అత్యధిక రోజులు హాజరై, ఎక్కువ ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా అరుదైన గుర్తింపు పొంది బలపాల, ఖమ్మం జిల్లా ఖ్యాతిని దేశం నలు మూలల వ్యాపింప జేశానని తెలిపారు. రెండు సార్లు ఎంపీ గా ఎంతో అభివృద్ధి చేశానని, మళ్లీ ఒకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. జిల్లా లో జాతీయ రహదారుల వెనుక తన ముద్ర ఉందని తెలిపారు. రూ 8వేల కోట్ల విలువైన జాతీయ రహదారులను జిల్లాకు తీసుకువచ్చానని తెలిపారు. అలివికాని హామీలతో ప్రజల్ని మోసగించిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పి, తనను గెలిపించి, కేసీఆర్ కు మద్దతుగా నిలవాలని కోరారు.విలువైన ఓటును సక్రమంగా వినియోగించుకుని, బీఆర్ఎస్ అభ్యర్థులను ఎన్నుకుంటే పార్లమెంట్ లో బలంగా గళం వినిపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాలో ఉంటున్న బలపాల గ్రామస్తులుతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షుడు , ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనార్టీ కన్వీనర్ జి. వీరభద్రం, భాగం కోటేశ్వరరావు,నామ సైదులు, దేవరపల్లి ఏకాంబరరావు, ముండ్ల రమేష్, నెల్లూరి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్‌తో మాటామంతి

కారు గుర్తుకు ఓటేసి తనకు మద్దతు ఇవ్వాలని ఖమ్మం పార్లమెంట్ బీ.ఆర్.యస్ పార్టీ అభ్యర్ధి నామ నాగేశ్వరరావు కోరారు.



ఆదివారం ఉదయం ఖమ్మం టౌన్ లోని రాపర్తి నాగర్ బీసి కాలనీ గ్రౌండ్ లో మార్నింగ్ వాక్ లో భాగంగా పలువురు వాకర్స్ ని కలసి కారు గుర్తుపై ఓటేసి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సంద ర్భంగా నామ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా పని చేశానని, ఖమ్మం ప్రజల సంక్షేమం, జిల్లా అభివృద్దే తన ధ్యేయం అన్నారు .ఆయన వెంట కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత సహ పలువురు నాయకులు ఉన్నారు.


## మీ బాగు కోరే నామనే గెలిపించండి

మీలో ఒకడిగా ..మీ వాడిగా ఉంటూ మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ నిత్యం మీ బాగు కోరుకునే బీఆర్ ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నామ నాగేశ్వరరావు తనయుడు నామ పృధ్వి తేజ అన్నారు.ఆదివారం ఆయన రఘునాథపాలెం మండలం చింతగుర్తి లో నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్క ఓటరును వ్యక్తిగతంగా కలిసి ఓట్లు అభ్యర్థించగా ఓటర్లు నుంచి మంచి స్పందన లభించింది. నామ గారికే ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపిస్తామని ప్రతి ఒక్కరూ చెప్పారు.. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మెంటెమ్ రామారావు, పాల్గొన్నారు.

# మనదే విజయం ... ఖమ్మం ఖిల్లాపై బిజెపి జండా ఎగురుతుంది..

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా ఆదివారం ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ ఖమ్మం కాంగ్రెస్ నేతల గుండెల్లో గుబులు మొదలయ్యింది, ఎన్నికల ప్రచారంలో నైనా ప్రజలను కలుసుకోకుండా ఏసీ గదుల్లో కూర్చుంటున్న ఆ పార్టీ నేతల నిజ స్వరూపాన్ని ప్రజలు అర్థంచేసుకోవాలని అన్నారు. బంజారా సోదర, సోదరీమణులు పెద్ద సంఖ్యలో బీజేపీ లో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. గిరిజన నాయకులు కృష్ణ రాథోడ్, జాటోత్ మోహన్, రవి రాథోడ్ నాయకత్వంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.



మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులెత్తిస్తున్న తీరుకు ముగ్ధుడినై సేవారంగం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చానని, ఖమ్మం ఎంపీ గా ఒక్క అవకాశం కల్పిస్తే కేంద్రం నుంచి అన్ని పథకాలు, ఎన్నో నిధులు రప్పించి అభివృద్ధి సాధిస్తానని వినోద్ రావు చెప్పారు. తక్కువ సమయంలోనే ప్రజల నుంచి తనకు లభించిన స్పందన అపూర్వమని, ఇందుకు సహకరించిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. మన ఖమ్మం ను ఎలా అభివృద్ధి చేసుకోవాలో బైట నుంచి వచ్చిన వ్యక్తి చెప్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామి రెడ్డి కి పరోక్షంగా చురకలు వేశారు. కాంగ్రెస్ నేతలు గెలిస్తే వారి పర్సనల్ గా డెవలప్ అవుతారని, వారి బిజినెస్ మీద ఫోకస్ చేసి ప్రజలను అశ్రద్ధ చేస్తారని వినోద్ రావు ఆన్నారు.



కాంగ్రెస్ 30, 40 సీట్లు కూడా దాటవని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 400 సీట్లతో ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామాల, పట్టణ స్వావలంబన కోసం తనకు తెలిసిన ప్రముఖ ఎన్నారై లు, పారిశ్రామిక వేత్తలతో మాట్లాడి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు.

**మాజీ మంత్రి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ రామారావు మాట్లాడుతూ..** బంజారా సోదరులు పార్టీలోకి రావడం అభినందనీయమన్నారు. అయోధ్య రామ జన్మభూమి లో భవ్యమైన రామ మందిర నిర్మాణంతో 500 ఏళ్ల హిందువుల కల సహకారం చేయడం జరిగిందన్నారు ఈన్నేళ్లు మీరేం చేశారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో గెలిచే సీట్ల లో ఖమ్మం మొదటి వరసలో ఉంటదన్నారు

**కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ..** జిల్లా బీజేపీ చరిత్రలో ఈరోజు ఒక సువర్ణ అధ్యాయం.. గిరిజన ప్రజా ప్రతినిధులు బీజేపీ లో రావడమన్నారు. అమలు కానీ హామీలతో కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో తిరిగే పరిస్థితి లేదని విమర్శించారు. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా మోడీ గారి కోసం ఓటు వేస్తామని చెబుతున్నారని తెలిపారు.

పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ 100 కు 100 శాతం ఖమ్మం పార్లమెంట్ లో బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుస్తారని చెప్పారు. ఆయన ఎన్నికల ప్రచారంలో గ్రామస్తుల ఆదరణ బాగుందన్నారు. బిజెపి మెజార్టీ హిందువుల పక్షమని అదే విధంగా మైనార్టీల పట్ల ప్రేమతో ఉంటామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటర్లు బీజేపీ కి వేయాలని కోరారు

~ాష్ట్ర గిరిజన మోర్చా కోశాధికారి కృష్ణ రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ లో గిరిజన సమాజ ఓటు రాజకీయాలకు కాలం చెల్లిందన్నారు. ప్రధాన మంత్రి మోడీ ఇచ్చేది హామీలు కాదనీ, అవి నమ్మదగ్గ గ్యారంటీలన్నారు.

దరావత్ సౌద్యానాయక్ (ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు), వరలోత్ సుఖ్యా నాయక్ (అప్పాయి గూడెం మాజీ ఎంపీటీసీ), భూక్యా రంగారావు (సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు), మాలోత్ అంజి (సర్పంచ్, ననునగో తండా), అజ్మీరా అరుణ (అప్పాయిగూడెం సర్పంచ్), వాంకుడోత్ కృష్ణ (వెంకటాయపాలెం తండా), ధరం సోహ మౌనిక, భానోత్ శంకర్ పాటి మీద గుంపు, ధరావత్ రాజు, కెలోత్ భారతి, గూగులోత్ కృష్ణ, తేజావత్ రమేష్ వర్ల మహేశ్వరరావు, దార్లోతి చందర్ ఎంపీటీసీ తిమ్మరావు పేట, ఈసం అరుణ ఎట్టి తులసి, భూక్యా జగ్గయ్య, దారావత్ సత్రం, తేజావాత్ లాల్ సింగ్, గుగులోథ్ శాంతి, భానోత్ సురేష్, అజ్మీరా వీరన్న మాజీ మండల ప్రధాన కార్యదర్శి, భనోత్ వెంకటయ్య నాయక్ వైరా, భాణోత్ బాలు నాయక్ జిల్లా వేదిక ఇంచార్జి, చాగంటి కోటశ్వరరావు మాజీ సొసైటీ వైస్ చైర్మన్, భానోత్ మదన్ %దీ=వా% , భానోథ్ భావ్ సింగ్ మాజీ వార్డ్ మెంబర్, వాంకోడోత్ శివ మాజీ విద్యా కమిటీ చైర్మన్, భానొథ్ కృష్ణ మాజీ విద్యా కమిటీ వైస్ చైర్మన్ భానోత రమేష్ మాజీ కో-ఆప్షన్ మెంబర్, మాలోత్ బాలు తదితరులు బీజేపీ లో చేరిన వారిలో ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీకే మాలల మద్దతు

## మాల మహానాడు జిల్లా ఐక్యవేదిక కన్వీనర్ గుమ్మడి కనకరాజు

తిరుమలాయపాలెం, మే 5, ప్రజా జ్యోతి :

దళితుల అభ్యున్నతికి సాధికారత కోసం గతంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేసిందని ప్రస్తుతం రాష్ట్రంతో పాటు దేశంలో అధికారంలో ఉంటే దళిత బలహీన వర్గాలకు మరింత మేలు జరిగే అవకాశం ఉన్నదని అందుకే కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని మాల మహానాడు జిల్లా ఐక్యవేదిక కన్వీనర్ గుమ్మడి కనకరాజు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం తెచ్చి చట్టబద్ధత చేయడం, ఆహార భద్రత చట్టం, భూ పంపిణీ, బ్యాంకుల జాతీయకరణ, పబ్లిక్ రంగ సంస్థల ఏర్పాటు ఇలాంటి చట్టాల ద్వారా దళిత గిరిజన బలహీన వర్గాల బహుముఖ అభివృద్ధికి పాటుపడింది కాంగ్రెస్ పార్టీ అని గుమ్మడి



కనకరాజు తెలిపారు

ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి కేవలం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ వారికి దేశ సంపదను దోచిపెడుతుందని దేశంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చివేసి ఎస్సి, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లు తొలగించే ప్రమాదం ఉందని అంబేద్కర్ వాదులను అణిచివేయడానికి బిజెపి తెలంగాణలో కంటోన్మెంట్ అసెంబ్లీతో సహా మూడు పార్లమెంటు రిజర్వ్ స్థానాలలో ఒక్కటి కూడా మాలలకు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో దళితులను కెసిఆర్ వంచించారని దళిత బంధు, మూడెకరాల భూమి లాంటి పథకాలను దళితులకు ఇస్తున్నట్లు ప్రచారం చేసి మాపై సమాజం అంతా అసూయ పడేలా చేసి రాష్ట్ర సంపదను వందల ఎకరాలు ఉన్న దొరలకు వారి కుటుంబ సభ్యులకు దోచిపెట్టారని ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేశారని సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారని కనకరాజు ఆరోపించారు దళిత బహుజనులు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అభివృద్ధి నిరోధకులైన బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని కనకరాజు దళిత బహుజనులకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మాలమహానాడు ఖమ్మం జిల్లా ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు చింతమాల సుందర్ రావు, టూటౌన్ అధ్యక్షుడు కరాటే వేణు, ఖమ్మం నగర అధ్యక్షుడు తురగా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జమ్మి వీరబాబు, ఎజ్జు ఏలియా, నాయకులు కొట్టే చార్లెస్, పట్టేటి ఉదయ్, ఉండేటి గణేష్, పాకాల పాటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండలో ఆయిల్ ఫామ్ తోట దగ్ధం రూ. 5 లక్షలు నష్టం

ముదిగొండ , మే 5, ప్రజాజ్యోతి:

మండల కేంద్రమైన ముదిగొండకు చెందిన వడ్డే0 మధుసూదన్ రావు అనే రైతు ఆయిల్ ఫామ్ తోటలో 100 చెట్లు దగ్ధమైనట్లు రైతు మధుసూదన్ రావు ఆదివారం తెలిపారు.ఆయిల్ ఫామ్ తోట పక్కన ఉన్న బానోత్ కృష్ణ తన వ్యవసాయ భూమిలో శనివారం సాయంత్రం మొక్కజొన్న దంటుకు నిప్పు పెట్టగా ఈదారగాలులకు మంటలు వ్యాప్తి చెంది ఆయిల్ ఫామ్ తోటను ఆవరించి సుమారు 100 చెట్లతోపాటు,వందల సంఖ్యలో అరటి చెట్లు, విద్యుత్ మోటర్లు,డ్రిప్,ఇరిగేషన్ పైపులు పూర్తిగా దగ్ధమై రూ 5 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు ఆయన చెప్పారు.దగ్ధమైన ఆయిల్ ఫామ్ తోటను పరిశీలించడానికి సోమవారం రైతులు సందర్శించినట్లు ఆయన పేర్కొన్నారు.



ముదిగొండలో ఆయిల్ ఫామ్ తోటలో చెట్లు దగ్ధమైన దృశ్యం.

# వైరా మండలంలో బి ఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

వైరా, మే 5 ,ప్రజా జ్యోతి :
ఖమ్మం జిల్లా వైరా మండలంలో బి ఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది బిఆర్ఎస్ పార్టీకి చెందిన వైరా ఎంపీపీ వేల్పుల పావని, జడ్పిటిసి నంబూరు కనకదుర్గ, పార్టీ జిల్లా నాయకులు మేడూరు రామారావు పలువురు మండల నాయకులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైరా మండలం గొల్లపూడి గ్రామంలో ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ నాయకత్వంలో వైరా మండల పరిషత్ అధ్యక్షురాలు వేల్పుల పావని జడ్పిటిసి నంబూరు కనకదుర్గ, పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మేడూరు రామారావు, డాక్టర్ బి కోటయ్య పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.
పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శ్రీమతి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిందని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తెచ్చారని, రాష్ట్రంలో పేద ప్రజలపై 7 లక్షల కోట్ల అప్పుల భారం మోపారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ, పేదలకు ఇండ్లు పలు సంక్షేమ పథకాలు పార్లమెంట్ ఎన్నికల అయిన వెంటనే అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన కొనసాగుతుందని ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొర్రా రాజశేఖర్, వెంకట నర్సిరెడ్డి,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘురాం రెడ్డిని గెలిపించాలని
## అన్నారుగూడెంలో ప్రచారం పోస్టర్లు పంపిణీ

తల్లాడ, మే 5,ప్రజాజ్యోతి :
ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య కరపత్రాలను ఆవిష్కరించి, ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ నగదు జమ చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవింద శ్రీనివాసరావు ట్రాక్టర్, రావుల గోపి గౌడ్, షేక్. జానీ, యువజన నాయకులు పిన్ని హరీష్, చాపలమడుగు కృష్ణ, గొడ్ల గురవయ్య, కార్తీక్, వేలాద్రి, తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష
## ఆర్టిఐ మాజీ కమిషనర్, డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్

కారేపల్లి, మే5, ప్రజాజ్యోతి:
భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని, రాజ్యాంగాన్ని పరిరక్షించడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అవుతుందని ఆర్టిఐ మాజీ కమిషనర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుగులోత్ శంకర్ నాయక్ కోరారు. కారేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన



విలేకరుల సమావేశంలో మాజీ ఆర్టిఐ కమిషనర్ డాక్టర్ గుగులోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వంలో గత పది సంవత్సరాల పాలనలో బడుగు, బలహీన, ఎస్సి,ఎస్సి, బిసి,లకు ఒరిగింది ఏమీ లేదని ,పేద, వెనకబడిన వర్గాల ప్రజల అభ్యున్నత కోసం పాటుపడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు .హస్తం గుర్తు - పేదోళ్లకు నేస్తం అని , కాంగ్రెస్ జెండా పేదోళ్లకు అండ అని, అందుకోసమే మే 13 వ తారీఖున జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు.బీజేపీ ప్రభుత్వం వస్తే రాజ్యాంగం ప్రమాదం లో పడుతుందని, రాజ్యాంగాన్ని మారుస్తాం ,రిజర్వేషన్లు తీసేస్తామనే మాటల్ని పటాపంచలు చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధిలో భాగ స్వాములు కావాలన్నారు. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి,చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా శంకర్ నాయక్ కోరారు. వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయకత్వంలోనే మరింత అభివృద్ధి అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాశ్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సురేందర్ మనియార్, గుగులోత్ భీముడు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, హనీఫ్, ఓయూ నాయకులు ప్రవీణ్ కుమార్ ,ఎం.అనిల్ కుమార్, రాజశేఖర్ యాదవ్, రంజిత్ సింగ్ ,బి.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదరాలికి కుట్టుమిషన్ వితరణ

ఖమ్మం,మే 5, ప్రజాజ్యోతి:
లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో ఈ రోజు ది 5-5-2024 న రీజనల్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు పెళ్ళిరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో మరియు మన లయన్ సభ్యుల ఆర్థిక సహకారంతో నిరుపేదరాలైన కొణిజర్ల గ్రామము వాస్తవ్యురాలు శ్రీమతి %ఖాఖ% ఇబ్రాంహీ స్వసక్తితో జీవనం కొనసాగించడం కొరకు వారికి రు 7000/- లు విలువ చేసే కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమములో అధ్యక్షులు తల్లపురెడ్డి క్రిష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, కోశాధికారి గడిపుడి జనార్ధన్, జోన్ చైర్మన్ డాక్టరు డి.పి. సి.రావు మరియు లయన్ సభ్యులు నాగుబండి క్రిష్ణ మూర్తి,గెల్లా శ్రీరామ్, వెంకన్న, కొణిజర్ల మాజీ జడ్. పి.టి.సి దొండపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# భారీ ఈదారగాలులులతో వర్షం
## నేలమట్టమైన రేకుల షెడ్లు,వృక్షాలు,విద్యుత్ స్తంభాలు
## నిలిచిపోయిన విద్యుత్

ముదిగొండ, మే 5, ప్రజాజ్యోతి:
మండలంలోని సువర్ణాపురం,పమ్మి,ముదిగొండ,చిరుమర్రి తదితర గ్రామాల్లో భారీ ఈదారగాల్లుతో,మబ్బులు తీవ్రంగా పట్టి,ఉరుములు,మెరుపులతో ఆదివారం సాయంత్రం అకాల వర్షం కురిసింది.దీంతో ఆయా గ్రామాల్లో వృక్షాలు విరిగి నేలమట్టమైనాయి. సువర్ణాపురం గ్రామంలో రేకులషెడ్లతోపాటు, విద్యుత్ తీగలు తెగిపడి స్తంభం విరిగి రోడ్డుపై పడింది.దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కల్లాలలో ఉన్న మొక్కజొన్న పంటను వర్షానికి తడవకుండా రైతులు పట్టాల కప్పుకున్నారు.



# కారు గుర్తుపై ఓటేసి నామాని గెలిపించండి

## 18వ వార్డు కౌన్సిలర్ అరిగే రజని 190, 191 బూతుల్లో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం

మధిర, మే 5, ప్రజాజ్యోతి :

ఈనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తు పై ఓటేసి టిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ ఎంపి అభ్యర్థి నామ నాగేశ్వరరావు గారిని గెలిపించాలని మధిర టౌన్ లోని 18వ వార్డు కౌన్సిలర్ అరిగే రజని కోరారు. ఆదివారం నాడు సాయంత్రం ఆమె ఆద్వర్యం లో 190, 191 బూతుల్లో పార్టీ శ్రేణులు డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఖమ్మం పార్లమెంట్ ఎంపీగా నామా నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ ప్రతిపక్ష నేతగా ఢిల్లీలో ఎన్నో పోరాటాలు చేశారని ఆమె గుర్తు చేశారు నిత్యం పార్లమెంట్ కార్యక్రమాలకు హాజరై ఖమ్మం పార్లమెంట్ స్థానం కోసం కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేశారని ఆమె కొనియాడారు పార్టీలకతీతంగా ఆయన చేసిన అభివృద్ధిని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకుని తిరిగి మరల ఆయన్ని మరోసారి పార్లమెంట్ అభ్యర్థిగా గెలుపొందిస్తే మిగిలిపోయిన పనులను కూడా పూర్తి చేసి ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెడతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషితో అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కారు గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో నామ నాగేశ్వరరావుని గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు ఈ ప్రచార కార్యక్రమం లో అరిగే శ్రీనివాసరావు,బాణాల శంకరాచారి, బత్తుల శ్రీనివాసరావు, గౌరరాజు నరసింహారావు, కొల్లా రఘురాం, గోపి, వెంకటరత్నం, బాణాల జానకి, ఆసిఫా, తదితరులు పాల్గొన్నారు.

## హోరెత్తిన బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ప్రచారం..

### డప్పు వాయిద్యాలు మేళ తాళాలతో ఘన స్వాగతం పలికిన మహిళలు..

### ఎంపీగా గెలిపిస్తే జిల్లాను అన్నివిధాల అభివృద్ధి చేస్తా..

తల్లాడ, మే 5, ప్రజాజ్యోతి :

ఖమ్మం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద రావు ఆదివారం తల్లాడలో చేపట్టిన ప్రచారం హోరెత్తింది. తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో ప్రచారకార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి తాండ్ర వినోద రావు హాజరై ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కేంద్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. దేశ ప్రజల కలల కన్నా రామాలయాన్ని నిర్మించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తొలుత మహిళలు డప్పు వాయిద్యాలు మేళతాళాల నడుమ ఆయనకు ఘన స్వాగతం పలికారు. తాండ్ర వినోద రావు ఓపెన్ టాప్ జిపు పై ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ ప్రతి ఒక్కరూ పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నంబూరు రామలింగేశ్వరరావు, బిజెపి మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, ఎంపీటీసీ చల్లా తిరుమలదేవి, నాయకులు చల్లానాగులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## మారెళ్ళ మల్లికార్జున్ రావు, డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

### భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు..

తల్లాడ, మే 5,ప్రజా జ్యోతి : లికాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, మారెళ్ళ మల్లికార్జునరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు హస్తంగుర్తుకు ఓట్లువేసి గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గినేని గోపయ్య, యల్లంకి వెంకటేశ్వరరావు, అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మల్లిడి రామయ్య, దొడ్డ వెంకటయ్య, తోట వెంకటేశ్వరరావు, అలవాల దావీదు, రెంటపల్లి మరియన్న, రాకేష్, నాగేశ్వరరావు, రామారావు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రఘురాం రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ మండలంలో కార్నర్ మీటింగ్,రోడ్ షో



బోనకల్,మే 5,ప్రజాజ్యోతి:

నేడు సోమవారం ఉదయం 9:30 గంటలకు మండల కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ వద్ద నుండి సిపిఐ, సిపిఎం,పార్టీలు బలపరిచిన ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ మండల కేంద్రంలో భారీ ఎత్తున రోడ్ షో కార్యక్రమం,కార్నర్ మీటింగ్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీరితోపాటు సిపిఎం, సిపిఐ,పార్టీల యొక్క జిల్లా నాయకులు పాల్గొనన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్,సిపిఎం,సిపిఐ పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బోలికొండ శ్రీదేవి నర్సింగ్ హోమ్ వారి ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం

### పాల్గొన్న ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్

ఖమ్మం టౌన్, మే 5, ప్రజాజ్యోతి:



ఎలాంటి మత విద్వేషాలు లేకుండా ప్రజలందరికీ సంక్షేమ పాలన అందించడం రాహుల్ గాంధీ తోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎన్ఎస్‌టీ రోడ్డు శ్రీదేవి నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఇక్కడికి విచ్చేసిన స్థానికులు, వివిధ పార్టీల నాయకులు, మేధావులను ఉద్దేశించి రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందరూ హస్తం గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి గౌడ్,మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణరావు , ప్రముఖ వైద్యులు, వై ప్రసాదరావు,,రెహెనా బేగం,సురేష్ బాబు,జగదీష్ ఎటిక్ మక్కా శేఖర్ గౌడ్ ఎక్స్ కార్పొరేటర్ వడ్డబైన నరసరావుగౌడ్ శంకర్రావు గౌడ్ పోతగాని కృష్ణారావు గౌడ్ బోడపట్ల వెంకన్న గౌడ్ ఉడుగు శ్రీనివాస్ గౌడ్ చీమల సీతారాములు గౌడ్ పాలేరు ఇంచార్జ్ అశోక్ గౌడ్ రామచంద్రరావు గౌడ్ రత్నం గౌడ్, వెంకటాద్రి గౌడ్, మరికంటి వెంకట్ గౌడ్ అడ్వకేట్ వెంకట్ గౌడ్ కొండ వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

